పురుషహంకారానికి ప్రతిరూపమైన పతితో ఆమె ఆదర్శకాపురం ఎలా చేసింది?

# మనసుమూలల్లో

ఎన్. హరిప్రియ కథ

ఆలస్యపోయిందన్న కంగారుతో భుజానికున్న బ్యాగ్‌కు హడావిడిగా తోసేస్తూ తన టేబుల్ దగ్గరకు చేరుకుంది మేడం వింధ్య.

అప్పటికే పి.ఏ. పాండు తన సీట్లో సెటిలై ఆమె కోసం ఎదురు చూస్తున్నాడు. రోజూ తానే ఠంచన్‌గా వచ్చేది.

తలెత్తి ఆమె ముఖాన్నే దీక్షగా చూశాడు. దాదాపు ముప్పై ఐదేళ్ల వింధ్య చూడచక్కని రూపవతి. తలంటే లూజుగా సగానికి రబ్బరు బాండ్ పెట్టింది. ఎత్తయిన పొడవాటి జుట్టు వెనక భాగం అంతా పరచుకోవడంతోపాటు ముందర ఫాలభాగంని కూడా కవర్ చేస్తోంది. తల వంచితే ఆమె ముఖంలో భావాలు కనిపెట్టటం కూడా కష్టమే! తల ఎత్తితే... తన పరిస్థితిని కప్పిపుచ్చుకుని కళ్లు కాంతివంతం చేసి మెరుపు ప్రదర్శించాలని ఆమెచేసే ప్రయత్నం విఫలమైనట్లు ఏడ్చిన గుర్తుగా కళ్లు ఎర్రబడి బాగా వాచి ఉన్నాయి.

ఎంత ఆఫీసరైనా ఆమె ఆ...డ...ది!! ఆమె పరిస్థితి ఏ మాత్రం ఆనందంగా లేదని పాండు ఇట్టే గ్రహించేశాడు.

ఎవరో మేధావి అన్నట్లు ముఖమే ఒక పుస్తకం. ముఖం చూస్తూ ఎన్నో విషయాలు గ్రహించవచ్చు. అంటే ఈ రోజు కూడా... ఆమె భవంతికి వెనుకవైపు అనుకునే తమ ఇల్లు కావటాన ఆమె భవంతిలో జరిగే ఏ కార్యక్రమమైనా ఇట్టే తెలిసిపోతుంది.

అదీ ఒక కారణం కాగా ఆ సీటులో నుండి ఆమె లేస్తే ఎంతో ఫ్రెండ్లీగా మూవ్ అవుతుంది. ఆమెవంకే పరీక్షగా




చూస్తున్నాడుగానీ ఆమె ఆ సీట్లో ఉండగానే అన్నీ తెలిసినా విషయం గురించి అడగలేకపోయాడు నలభై ఏళ్ల పెంపు. ఆమె ముంజేతులమీద గాజులు గీరుకున్నట్లురక్తం ప్రవహిస్తున్న గాట్లు. పుట్టిన వాతలు!

ఆ యిల్లాలు భర్త చేతుల్లో ప్రతిరోజూ అనుభవించేది నరకమేనని తనకు తెలుసు... తననే చూస్తున్నాడని గమనించిన వింధ్య

కావాలని అతని చూపులో చూపి కలిపి నవ్వు తెచ్చి పెట్టుకుంటూ పెదవి కదిలించబోయి ంది. తన ప్రయత్నం విఫలమైనట్లు అతనికి నవ్వేరాలేదు.

చేతలు అబద్ధం చెప్పవచ్చు.

ముఖం, చూపులు అబద్ధం చెప్పవు. చెప్పలేవు.

తనను తనే సర్దుక్కూర్చుంది. ఆ మాత్రం చనువు చాలు. అతను చొరవ తీసుకోటానికి.

"అతనితో అంతలేసి బాధలు పడకపోతే శుభ్రంగా వదిలి పారెయ్యరాదూ? నీ బ్రతు కేదో నువ్వు దర్జాగా బ్రతకగలిగే శక్తి నీకుందిగా?" అంటూ ఎంతోమంది హితు లూ, సన్నిహితులు హెచ్చరించినా వింధ్య మాట్లాడదు.

చాలాసార్లు ఆమెకీ అలాంటి ఊహే వస్తుంది. కానీ అది క్షణికం. ఎన్ని వందలసా ర్లో తన భర్త మహేష్‌తో విడిపోయి బ్రతకడాన్ని ఊహించుకుందామని ప్రయత్ని ంచింది. ఎన్నిసార్లో తనకు తాను హిప్నటైజ్ చేసుకున్నా జరగలేదా పని. అదేకాదు. కొట్టినప్పుడెప్పుడైనా పంతానికిపోయి రెండు రోజులు కావాలని ముఖం తప్పిస్తే ఆ వంటరితనం, అతన్ని చూడకుండా ఉండలే నితనం పెనుభూతంలా భయపెట్టేది. దాని కి కారణం కేవలం తనకి అతని మీదున్న ప్రేమ! అదొక్కటే అతని విషయంలో ఆమెని కట్టి పడేసింది. ఆమె సబ్‌కాన్షియస్ లో అదో తెలీని వ్యతిరేకత! బలహీనత! అలాంటి ఆమె శాశ్వతంగా అతన్ని వదిలి...

అసలు ఏ ఒక్క మనిషికైనా మంచో, చెడో ఆచరణలో పెట్టాటంటే దానిపట్ల ఆ మనిషికి అణువంతైనా నమ్మకమో, ఇష్టమో ఉండి తీరాలి. అలాంటి రూపుకట్టలేని భావనలు రూపం పోసుకుని బలం పుంజుకో వటం లేదు!

భర్త తాలూకు ఆస్తి, హోదా ఇవన్నీ స్త్రీ పరిస్థితికి గౌరవం ఆపాదించేవే ఐనా భార్యని బ్రతికించటానికి భర్తద్వారా గుప్పెడు ఓదా ర్పు, పిడికెడు సామభూతిని కూడా దయత ల్చాలి.

తను జాబ్‌చేసి అతన్ని బ్రతికిస్తున్నా భర్త అర్థంలేని పౌరుషానికీ, ఉపయోగంలేని ఆవేశానికీ, ఉపయుక్తం కాని కోపానికీ, వ్యర్థమైన రోషానికీ ఏకైక బలిపశువు ఆమె. అతనిలో అనురాగం, మమత, గౌరవం, ప్రేమ ఇవేమీ కించిత్ లేవు.

పెళ్లి కుదిర్చిన వారుగానీ, క్యాసెట్‌లలో , పెళ్లి ఫోటోలలో ఉన్న ఏ వ్యక్తిగానీ, అప్పగింతలలో కన్నీళ్లు కార్చిన ఏ బంధువుగా నీ ఇప్పటి ఆమె స్థితికి కారణం అడగరు. కనీసం తెలుసుకోటానికి కూడా ప్రయత్నిం చరు. అతని పరిస్థితికి కారణం మగవాడు కావటమే. అది సంఘం చెప్పే నిర్వచనం. ఆమె స్థితికి మాత్రం కారణం ఆడదవేది ఒకటైతే రెండో కారణం 'ఖర్మ'. ఇది సంఘం చెప్పే తీర్పు, చేసే శాసనం. ఈ రెంటినీ అధిగమించాలని చూస్తే అది బరితెగించటం.

తన సంసారమనే ఊబిలో అతనిది చలనంలేని కరుకుదనం. కన్నీళ్లు కార్చేలా హింసించి అవి మింగి కడుపునిండినట్లు

తృప్తి పడటం అతని అలవాటు.

ఆమె సంపాదించకపోతే రాక్షసుడౌతాడు. తను పెట్టే బాధలన్నిటినీ గడప లోపలే దిగమింగి నవ్వు ముఖంతో గడప దాటకపోతే ఉగ్రరూపం ధరిస్తాడు.

ఇవి చాలు ఆమె ఏమిటో తెలుసుకోటానికి.

ఇవి చాలు ఆమె సంసారం ఏమిటో అర్థమవటానికి.

కానీ... ఆమె భర్త ఎందుకలా తయారయ్యాడూ అనే ప్రశ్న తెలీని వారు వాళ్లకై వాళ్లు చెప్పుకునే సమాధానం—

"కారణం ఆ భార్యే" అని లేదా "ఆమె రాక్షసై గయ్యాళితనం వెళ్లబోస్తోందని!"

పాండుకి కూడా అదే సమాధానం ఎదురైనా భావం మాత్రం వేరుగా ఉంటుంది. అతనిలోని ఆలోచనాపరుడి సమాధానం వేరుగా ఉంటుంది—

"వింధ్య తనకు తెలీకుండానే అతని కోరికల్నితోసిరాజని అతని ఇగోని హర్ట్‌చేసి అతనిలోని పైశాచికత్వాన్ని ట్యూన్ చేస్తోందేమో! అలా ఆనందం పొందుతోందేమో. ఎలా?..." అతనెన్ని చిత్ర విచిత్ర పద్ధతుల్తో హింసించినా సాధారణ ఆడదానిలా పోట్లాడి, యాగీ చెయ్యదు.

నెమ్మదిగా, మౌనంగా హింస పడుతూ అతనిలో మరింత కసి రేపుతుందేమో!


ఆ తరువాత అతని కోపం దిగజారిపోయిన తరువాతైనా బైటపడదు.

పైగా "ఈ మొగుడు లేకపోతేనేం?" అని ఎవరైనా దుయ్యబడితే అతన్నే సమర్థిస్తుంది కూడా.

"ఆయన మొదట్లో చాలా మంచివారు. ఇప్పుడే ఇలా అయిపోయారు" అంటుంది ఎప్పటికప్పుడు.

ఆమె లోకానికి అతను కేంద్ర బిందువు.

ఆమె ప్రేమకు అతను ఏకైక వారసుడు, అది తెలిసినా ఆమెను ఆ కక్ష్య దాటించి ఆలోచింపజేయాలనేదే పాండు ప్రయత్నం.



ఆమెనా కష్టాల నుండి తప్పించి తన శక్తి మేర ఆమెను ఆనందింపజేయాలనేదే ధ్యేయం. ఆ మాటే ఆమెతో అంటే
"ఆయన్ని వదిలి ఇలాకాక మరోలా ఎలా బ్రతకాలో, ఆలోచించాలో కూడా అర్థం కావటం లేదు. ఇదీ ఆమె సమాధానం.

ఐనా కొన్ని క్షణాల్లో కొందరు మాట్లాడే మాటలు మంత్రాక్షరాల్లా వెలుతురు స్వరాలు పలికిస్తాయేమో! ఆమెతో కొంత సమయం తర్వాత అతని మాటలు ఆలోచనగామారి రక్తంతో కలిసి అయస్కాంతంలా వ్యాపిస్తోంది. అది అవకాశంగా తీసుకున్న అతను ఇంకా ఏమేమి ఆలోచించగలరో ప్రయత్నించి చూడండి" అంటే

'అంటే!' ఎదురుప్రశ్నేసింది అర్థం కానట్లు.

"దెబ్బలు తినటం, బాధలు భరించటం, అమానుషాలన్నింటినీ ఓర్చుకోవటం, మా ఆయన్ని ప్రేమిస్తున్నాను అనుకుని ఆత్మవంచన చేసుకోవటం... ఇవికాక ఇంకేం చెయ్యగలరో ఆలోచించండి" అంటూ ఆమె ఆలోచనకి పదును పెట్టాడు.

దీనివల్ల జరిగే ఫలితమేమో గానీ కాస్సేపావిడ జీవితం మరో కొత్త ప్రపంచంలోకి తొంగి చూడటం ప్రారంభమైంది.

మనిషిలో కనపడని మార్పులు ఆమెలో వ్యక్తిని ప్రభావితం చేస్తుంటే కనిపించే మార్పులు మాత్రం ఆమెలో చురుకుదనం, నిబ్బరం గమనిస్తున్నాడు...

ఒకరోజు మాటల సందర్భంలో—

'మీలో చాలా మార్పు వస్తోంది' అంటే

"ఔను. ఆలోచించటం నేర్చుకుంటున్నాను" అంది.

ఆ మాట అతని లోలోపల అంతరంగాన్ని కదిపి, కుదిపి ఆనంద తరంగాల్లో ముంచెత్తుతూంది.

"ఏం నేర్చుకుంటున్నారు?" కుతూహలంగా అడిగాడు.

"అజ్ఞానంలో ఉన్న మనిషికీ, మేధావంతుడైన మనిషికీ తేడా అతని జీవన విధానంలోని కోరికలకూ, అవసరాలకూ గౌరవించే విధానంలోనే బైటపడుతుందని తెలుసుకుంటున్నాను"

తుపాకీ గుళ్లలాంటి మాటలు!

మనసులోనే ఎగిరి పడ్డాడతను.

"ఐ మీన్..."

"సారీ మీ ఉద్దేశం నాకర్థమైంది పాండు గారూ! మానసికంగా మీరు నాకు చేయూత నివ్వాలన్న మీ ఉద్దేశం నా కర్థమైంది. కానీ నా ఉద్దేశమే మీ కర్థం కాలేదు. ఆయనంటే నాకు ప్రేమే కాదు, ప్రాణాధికం కూడా. అందుకే ఆయన ఆలోచనా పరిధి దగ్గరే ఆగిపోతున్నాను. ఆయనా అక్కడే నన్ను కలుసుకుంటున్నారు. అది లోకానికీ మీకూ అర్థం కాదు. ఇప్పటికి నాకూ ఒక విషయం అర్థమైంది. జీవితావసరాలు ఆ మనిషికి ఇచ్చి రక్షించటం కాక అసలు ఆ మనిషికి నేనే తోడునీడ అయి బ్రతికేట్లు చెయ్యటం మంచి పని అని! ఒకప్పుడు భయంగా బ్రతకటానికి అలవాటు పడ్డ నేను ఇప్పుడు నన్ను నేను పెంచుకుంటూ ఎదుగుతూ బ్రతకటం నేర్చుకున్నాను. నన్ను నేను రక్షించుకోటానికి చీకటి ఆలోచనలకి వెన్నెల మెట్లు కడుతున్నాను. నా చిన్ని ప్రపంచాన్ని రక్షించుకోవటంనేర్చుకుంటున్నాను. ఇప్పుడు

నా యిల్లు, నా కాపురం ప్రశాంతంగా ఉన్నాయి. ఇది లోకంతోపాటు మీరూ గ్రహించగలిగితే నా జన్మ ధన్యమైనట్లే! భార్యాభర్తల ఐకమత్యం మూసిన గుప్పిటలాంటిదనీ అది లేకపోతే అంతా శూన్యమనీ ఆయనకు తెలిసి వచ్చేలా నేర్పటం నేర్చుకున్నాను. ఇదంతా నాకాయన మీదున్న ప్రేమ కాదంటారా? అంతేకాదు. ఆయనలా ఎందుకు ప్రవర్తిస్తున్నారో తెలుసుకోటానికీ, తెలుసుకుని ప్రేమను చంపుకోటానికీ నేనెప్పుడూ ప్రయత్నించలేదు''.

వింధ్యా! వింధ్యా!! సత్యభామ, సావిత్రి, అనసూయలు భక్త తత్వంతో భర్తల్ని గెలుచుకున్నారు. కానీ.. నువ్వు... నువ్వు...

''ఆయన నన్ను హింసలు పెట్టినన్నాళ్లు బహిరంగంగా లోకం నన్ను నిరసించింది. హేళన చేసింది. ఆయన పురుషాధిక్యాన్ని మరింతగా రెచ్చగొట్టింది. ఆ పురుషాధిక్యపు అహంభావాన్ని రెట్టింపు చేసింది. కాని ఇప్పుడు?.. ఇప్పుడు మా ఐకమత్యాన్ని చూసి భుజాలు తడుముకుంటూ మొహం చాటు చేస్తోంది. మమ్మల్ని విమర్శించటానికి జంకుతోంది. ఇదంతా ఎవరి శ్రమ అంటారు? నేను ఆ రోజుల్లో సహనంతో, ఓర్పుతో ఓర్చుకుని ఉండబట్టే నన్ను చూసి ఈనాడు లోకం జంకుతూంది. అలాకాక నేను నా కక్ష్య దాటి మీ ఆలోచనా పరిధిలోకి ప్రవేశించినట్లయితే లోకంతోపాటు మీ దృష్టిలో కూడా భర్తొదిలేసినదానిలా ముద్రపడి సమాజంలో చులకనయ్యేదాన్ని కాదంటారా? జవాబివ్వలేని ప్రశ్నలపరంపర. కానీ...

అది చాలు. తను కోరుకున్నది ఆమె సుఖ, సంతోషాల్ని. ఆమెను ఎలాగైనా సుఖపెట్టాలనీ, ఎలాగైనా సుఖపడేలా చెయ్యాలనీ తన తపన. అది మరో రూపం దాల్చకముందే ఆమె జీవితంలో వెలుగు రేఖల్ని ఆమే స్వయంగా విరజిమ్ముకుంది. అదేగా తను కోరుకుంది? అదిమాత్రం ఆమె మీద తనకున్న ప్రేమ కాదూ???

*



## పేరు

"ఏమే ఏ పేరు పెడుతున్నావు! వంటిగాడికి" అడిగింది అక్కయ్య

"బావ పేరు మొదటి అక్షరం వచ్చేట్లు పెడ్తున్నావక్కా" చెప్పింది చెల్లెలు

– మారోజు వెంకటాద్రి
(సూర్యాపేట)